ప్రజా వాణికి మూడు ఫిర్యాదులు

ప్రజావాణిలో ఫిర్యాదులను స్వీకరిస్తున్న రాజేంద్రనగర్ డీసీ రవికుమార్

బండ్లగూడ,నవంబర్ 11 : రాజేంద్ర నగర్ సర్కిల్ జీహెచ్ఎంసీ కార్యాలయంలో సోమవారం ప్రజావాణిని ఉప కమిషనర్ రవికుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు.వివిధ సమస్యలపై మూడు ఫిర్యాదులను డీసీ రవికుమార్‌కు అందజేశారు. రెండు ఇంజినీరింగ్ విభాగానికి చెందినవి కాగా, ఒకటి టౌన్‌ప్లానింగ్ విభాగానికి చెందిన వాటిని సంబంధిత అధికారులకు అందజేశారు.వెంటనే సమస్యలను పరిష్కరించాలని కోరారు.

'ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ పాత్ర కీలకం'

హిమాయత్‌నగర్,నవంబర్11: సాంకేతిక రంగంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ పాత్ర కీలకమని బాబూ జగ్జీవన్‌రామ్ ప్రభుత్వ డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ విజయ్‌కుమార్ అన్నారు. సోమవారం నారాయణగూడలోని బీజేఆర్ ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌పై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమకాలీన ప్రపంచంలో ఏఐతోనే అనేక విషయాలు తెలుస్తున్నాయని, విద్యతో పాటు సాంకేతిక,కమ్యూనికేషన్ నైపుణ్యాలను విద్యార్థులు పెంచుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కాలేజీ వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రాపోల్ శ్రీనివాస్, ప్రతినిధులు కడారి శ్రీనివాస్‌రావు,భరద్వాజ్,సాయి మనోహర్, జనార్దన్,రాము పాల్గొన్నారు.

బీఈడీ రీవాల్యూయేషన్ ఫలితాలు విడుదల

ఉస్మానియా యూనివర్సిటీ, నవంబర్ 11: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలో బీఈడీ మొదటి సెమిస్టర్ పరీక్షల రీవాల్యూయేషన్ ఫలితాలను విడుదల చేసినట్టు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ రాములు ఒక ప్రకటనలో తెలిపారు.

పబ్లిక్ ప్లేస్‌లో.. ప్రైవేట్ ట్రాన్స్‌ఫార్మర్

పబ్లిక్ ప్లేస్‌లో ప్రైవేటు వ్యక్తి ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేశారు. అయినా సంబంధిత అధికారులు తమకేమి పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారు. ఇంతకి ఇదెక్కడో అనుకుంటున్నారా... మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని పుప్పాలగూడ తిరుమలహిల్స్‌కాలనీలోని సర్వే నెంబరు 87, 119లో తనకున్న 225 గజాల స్థలంలో ఓ వ్యక్తి నిబంధనలను అతిక్రమించి అదనపు అంతస్తుల భవనాన్ని నిర్మించాడు. పక్కన ఉన్న పబ్లిక్ స్థలంలో ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేసుకున్నాడు. అంతేకాదు అక్కడున్న పెద్ద చెట్టును సైతం నరికి ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేశారు. రికార్డుల ప్రకారం అది సర్కారు భూమి...ఓ ప్రైవేటు వ్యక్తికి సంబంధించిన ఇంటి ట్రాన్స్‌ఫార్మర్ అక్కడ ఎందుకు ఏర్పాటు చేయించారంటూ విద్యుత్ అధికారులను ప్రశ్నిస్తే సమాధానం దాటవేస్తున్నారే తప్ప చర్యలు తీసుకోవడంలేదని స్థానిక ప్రజలతో పాటు ఆల్ కాలనీల సమాఖ్య అధ్యక్షుడు అవినాష్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు – మణికొండ

ఆప్కోకాలనీలో ఇంటింటి సర్వే వివరాల నమోదును పరిశీలిస్తున్న ఉప కమిషనర్ రవికుమార్



రాజేంద్రనగర్‌లో ఇంటింటి సర్వేను పరిశీలిస్తున్న జీహెచ్ఎంసీ జోనల్ కమిషనర్ వెంకన్న

సర్వేకు ప్రజలు సహకరించాలి

మైలార్‌దేవ్‌పల్లి/బండ్లగూడ , నవంబర్ 11: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సమగ్ర సర్వేకు ప్రజలంతా సహకరించాలని రాజేంద్రనగర్ సర్కిల్ జీహెచ్ఎంసీ ఉప కమిషనర్ రవికుమార్ సూచించారు. మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలోని ఆప్కో కాలనీ తదితర ప్రాంతాల్లో జరుగుతున్న సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వేను సోమవారం ఆయన సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎన్యూమరేటర్లు నమోదు చేస్తున్న వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఇంటికి ఎన్యూమరేటర్లు వచ్చి కుటుంబ వివరాలు, కుల గణన చేపడతారన్నారు. అందరూ వారికి సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు నర్సింహ, ఎనూన్యుమరేటర్లు పాల్గొన్నారు.

ఇంటింటి సర్వేను పరిశీలించిన జోనల్ కమిషనర్

రాజేంద్రనగర్‌లోని సన్‌రైజ్ కాలనీలో జరుగుతున్న ఇంటింటి సర్వేను జీహెచ్ఎంసీ జోనల్ కమిషనర్ వెంకన్న డీసీ రవికుమార్‌తో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా వెంకన్న మాట్లాడుతూ సర్వేను పకడ్బందీగా చేపట్టాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఎన్యూమరేటర్ అలివేలు,ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కురుమలను ఎస్టీ జాబితాలో చేర్చాలి

మైలార్‌దేవ్‌పల్లి, నవంబర్ 11: రాష్ట్రంలో కురుమ కులస్తులను బీసీ–బీ నుంచి ఎస్టీ జాబితాలో చేర్చాలని రాష్ట్ర కురుమ సంఘం కార్యదర్శి అడికే మహేందర్ అన్నారు. కురుమ సంఘం సీనియర్ నాయకులు అడికే రాజు ఆధ్వర్యంలో సోమవారం రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డిని కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కురుమ కులస్తులకు జీవనోపాధి గొర్రెలు, మేకలు మేపడం వృత్తిగా ఉందన్నారు. తమ జీవనోపాధి రాష్ట్రంలోని అన్ని అడవి ప్రాంతంలో మేపేందుకు వెళ్తుంటారన్నారు. ఇతర రాష్ట్రాల్లో కురుమలను ఎస్టీ జాబితాలో ఉన్న విధంగానే రాష్ట్రంలో కూడా ఎస్టీ జాబితాలో కలపాలని దీనివల్ల కురుమలు అన్ని రంగాల్లో రిజర్వేషన్లు పొంది లబ్ధిపొందుతారన్నారు. ఈ కార్యక్రమంలో ఏ.సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డిని కలిసి వినతిపత్రం అందజేస్తున్న రాష్ట్ర కురుమ సంఘం ప్రతినిధులు

తెలంగాణ స్పైసీ కిచెన్ పరిశీలన: జూబ్లీహిల్స్ రోడ్డు నంబర్1లో ఆదివారం తెల్లవారు జామున భారీ పేలుడు జరిగిన తెలంగాణ స్పైసీ కిచెన్‌ను హైడ్రా కమిషనర్ రంగనాథ్ సోమవారం పరిశీలించారు. పేలుడుకు గల కారణాలను నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. జిల్లా ఫైర్ అధికారి మహేందర్‌రెడ్డి, ఖైరతాబాద్ స్టేషన్ ఫైర్ ఆఫీసర్ మోహన్‌రావు, హైడ్రా రీజినల్ ఫైర్ ఆఫీసర్ జయప్రకాష్ తదితరులు ఘటనా స్థలాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. రెస్టారెంట్‌లో ఉన్న ఫైర్ సేఫ్టీ విధానంతో పాటు ఇతర అంశాలను హైడ్రా అధికారులు పరిశీలించారు. –బంజారాహిల్స్,నవంబర్ 11

తాగునీటి సమస్యను పరిష్కరించాలి

మణికొండ, నవంబర్ 11: పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా తాగునీటి ఇబ్బందులను తీర్చాల్సిన బాధ్యత జలమండలి అధికారులపై ఉందని మణికొండ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ కె.నరేందర్‌రెడ్డి అన్నారు. అల్కాపూర్ టౌన్‌షిప్‌లోని 2.5 ఎంఎల్ రిజర్వాయర్ నుంచి నీటి సరఫరాను ప్రారంభించాలని కోరుతూ సోమవారం హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్‌బీ డైరెక్టర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కె.నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ మణికొండలోని అల్కాపూర్ టౌన్‌షిప్‌లో వోఆర్ఆర్ ఫేస్–3 తాగునీటి సరఫరా ప్రాజెక్టు కింద 2.5 మిలియన్ లీటర్ల నీటి రిజర్వాయర్‌ను నిర్మించడం జరిగిందన్నారు. పనులు పూర్తైనప్పటికీ నీటి సరఫరా ప్రారంభించలేదన్నారు. ఇదే విషయాన్ని జలమండలి డైరెక్టర్‌కు విన్నవించామని తెలిపారు. ఆయన సానుకూలంగా స్పందించారన్నారు.వినతిపత్రం అందజేసిన వారిలో కౌన్సిలర్ శ్రీకాంత్ తదితరులున్నారు.

జలమండలి డైరెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న మణికొండ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ కె.నరేందర్‌రెడ్డి

బండ్లగూడకు హిమాయత్ సాగర్ నీరు

త్వరలోనే పనులు ప్రారంభం : మేయర్ లతాప్రేమ్‌గౌడ్

బండ్లగూడ, నవంబర్ 11: బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో మంచినీటి సమస్య త్వరలోనే తీరనున్నట్లు మేయర్ లతాప్రేమ్‌గౌడ్ పేర్కొన్నారు.బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో అమె ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పలు అంశాలను వెల్లడించారు.కార్పొరేషన్ పరిధిలో మంచినీటి సరఫరాను మెరుగుపర్చేందుకు ప్రభుత్వం నుంచి రూ. 6 కోట్ల 50 లక్షలు మంజూరైనట్లు ఆమె తెలిపారు.కార్పొరేషన్ ప్రజలకు హిమాయత్ సాగర్ నీరు అందిస్తామని ఇచ్చిన హామీ మేరకు మంచినీటి పైపులేన్లను ఏర్పాటు చేయనున్నట్లు ఆమె తెలిపారు.

పార్కుల సుందరీకరణకు ప్రత్యేక చర్యలు

గోల్నాక, నవంబర్ 11: అంబర్‌పేట నియోజకవర్గ వ్యాప్తంగా పార్కుల సుందరీకరణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అన్నారు. సోమవారం గోల్నాక డివిజన్ తులసీనగర్ కాలనీలో రూ.30 లక్షలతో ఆధునీకరించిన పార్కును ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పార్కుల్లో ప్రజలకు ఆహ్లాద వాతావరణం కల్పించేలా రకరకాల మొక్కలు నాటి చిన్నా, పెద్దా ఇంటిల్లిపాది సేద తీరేలా తీర్చి దిద్దుతున్నామని ఆయన తెలిపారు.

16నుంచి అయ్యప్పస్వామి మండలపూజ

అయ్యప్ప స్వామి మండల పూజ కరపత్రాలను ఆవిష్కరిస్తున్న ఆలయ ఈవో శ్రీనివాసశర్మ తదితరులు

బంజారాహిల్స్,నవంబర్ 11: శ్రీనగర్ కాలనీలోని శ్రీ వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో కొలువు తీరిన శ్రీ అయ్యప్పస్వామి ఆలయంలో స్వామివారి మండల పూజా మహోత్సవాలు ఈ నెల 16 నుంచి డిసెంబర్ 27వరకు కనులపండుగగా నిర్వహించనున్నారు. సోమవారం శ్రీనగర్ కాలనీలోని ఆలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆలయ ఈవో ఎం.శ్రీనివాసశర్మతో పాటు అయ్యప్ప స్వామి ఆలయ ప్రధాన అర్చకులు శ్రీనివాస్ గురుస్వామి, వేంకటేశ్వరస్వామి ఆలయ ప్రధాన అర్చకులు మురళీధరశర్మ తదితరులు కలిసి అయ్యప్పస్వామి మండల పూజా మహోత్సవాల కరపత్రాలు ఆవిష్కరించారు.

- మండలపూజ మహోత్సవాల్లో భాగంగా ఈనెల 16న గణపతిపూజ, పుణ్యావచనం, దీపారాధన, దేవతాహ్వానం,కలశస్థాపనం, అభిషేకం తదితర పూజా కార్యక్రమాలు ఉంటాయని ఈవో శర్మ తెలిపారు.
- మండలపూజలో భాగంగా ప్రతిరోజూ నిత్యపూజలతో పాటు మధ్యాహ్నం అయ్యప్ప మాలధారులకు బిక్ష, సాయంత్రం మహాపడిపూజ. హరివరాసనం, అల్పాహారం తదితర కార్యక్రమాలు ఉంటాయని వివరించారు.
- డిసెంబర్ 8న 108కలశాలతో స్వామివారికి అభిషేకం.
- 15న గజారోహణ మహోత్సవం,
- 27న మహా పూర్ణాహుతి తదితర కార్యక్రమాలు ఉంటాయని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఆలయ సీనియర్ అసిస్టెంట్స్ రంగారెడ్డి, హర్‌జీత్ కౌర్, అర్చకులు శేషాచార్యులు,శశికుమార్, జ్యోతిశ్చంద్ర శర్మ తదితరులు పాల్గొన్నారు.

మానవ అక్రమ రవాణా నిర్మూలన అందరి బాధ్యత

శంషాబాద్ ఎంఈవో లక్ష్మణ్ నాయక్

శంషాబాద్ రూరల్, నవంబర్ 11 : మానవ అక్రమ రవాణా నిర్మూలన అందరి బాధ్యత అని శంషాబాద్ ఎంఈవో లక్ష్మణ్‌నాయక్ తెలిపారు. సోమవారం శంషాబాద్ పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మానవ అక్రమ రవాణాపై ప్రజ్వల స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో అవగాహన సమావేశం నిర్వహించారు. సమావేశంలో పాల్గొన్న ఎంఈవో లక్ష్మణ్ నాయక్ మాట్లాడుతూ మానవ అక్రమ రవాణా ప్రపంచ వ్యాప్తంగా అత్యంత వేగంగా విస్తరిస్తూ ఎంతోమంది అమ్మాయిల జీవితాలు నాశనం చేస్తున్నట్లు వివరించారు. మధ్య తరగతి అమ్మాయిలు, మహిళలు అధిక సంఖ్యల్లో అక్రమ రవాణాకు గురవుతున్నట్లు చెప్పారు.విద్యార్థులు స్మార్ట్ ఫోన్ వాడడం ద్వారా అనేక విధాలుగా నష్టపోతున్నట్లు చెప్పారు. సమావేశంలో ప్రాజెక్టు మేనేజర్ బలరామకృష్ణ,సురేష్‌కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జ్యోతి ప్రజ్వలన చేసి సమావేశాన్ని ప్రారంభిస్తున్న ఎంఈవో లక్ష్మణ్ నాయక్

అబాకస్‌లో ..సిప్ అబాకస్ విద్యార్థుల ప్రతిభ

సిప్ అబాకస్‌లో అవార్డు పొందిన విద్యార్థినిని అభినందిస్తున్న సెంటర్ హెడ్ గడ్డి శ్రీవాణికిరణ్‌కుమార్

మణికొండ, నవంబర్ 11: మణికొండ జ్ఞానవాటికా సిప్ అబాకాస్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభకనబరిచి అవార్డులు పొందడం హర్షించదగ్గ విషయమని సెంటర్ హెడ్ గడ్డి శ్రీవాణికిరణ్‌కుమార్ అన్నారు. కోల్‌కత్తాలోని జాయ్‌లో ఈ నెల 10న బిస్వా బంగ్లా మేళా ప్రాంగణంలో ఈ పోటీలను నిర్వహించారు. ఈ మెగా పోటీల్లో ప్రపంచ వ్యాప్తంగా 6000 మంది సిప్ అబాకస్ విద్యార్థులు పాల్గొన్నారు. అందులో తమ సెంటర్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభకనబరిచి అవార్డులు సాధించారన్నారు. అడ్వాన్స్ లెవల్ 1 కేటగిరిలో ఆయోన్ కర్రీ 2వ బహుమతి, అక్షయరెడ్డి, తోషిత్ గణేష్ నందన్ 3వ బహుమతి, అక్షరెడ్డి, అక్షయ బోయపాటి, రోహిత్ సాయి అభిలేష్, సాహిత్ నిహాల్, విరాట్ కొల్లాలు అవార్డులు సాధించారన్నారు.ఈ సందర్భంగా అవార్డులు సాధించిన విద్యార్థులను అభినందించి సన్మానించారు.

ఇళ్లు ఖాళీ చేయకపోవడంతో..

ఇరువర్గాల దాడి

ఇరువురిపై కేసు నమోదు

బండ్లగూడ, నవంబర్ 11 : అద్దె ఇంటిని ఖాళీ చేయకపోవడంతో ఇంటి యజమాని, కిరాయిదారుడికి మధ్య జరిగిన ఘర్షణలో కర్రలతో కొట్టుకున్నారు.ఈ ఘటన అత్తాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం అసన్‌నగర్‌కు చెందిన జహంగీర్ అతడి ఇంటి కాగితాలను అఫ్రోజ్ అనే వ్యక్తి వద్ద ఏడాది క్రితం కుదువపెట్టి ఐదు లక్షలు అప్పుగా తీసుకున్నాడు. అందులో నాలుగు లక్షల 50వేలు జహంగీర్ తిరిగి అఫ్రోజ్‌కు ఇచ్చాడు.కాగా అఫ్రోజ్ అప్పటికే ఆ ఇళ్లును హైమద్ బేగంకు అద్దెకు ఇచ్చాడు.అఫ్రోజ్ మిగిత 50వేల ఇవ్వాలని జహంగీర్‌పై వత్తిడి తెచ్చారు. దీంతో జహంగీర్ తన ఇంట్లో ఉన్న వస్తువులు విరిగిపోయాయి వాటిని మరమ్మతులు చేసి ఇస్తే 50వేలు ఇస్తానని అఫ్రోజ్‌కు తెలిపాడు.దీంతో కిరాయికి ఉంటున్న హైమద్‌బేగంను ఇళ్లు ఖాళీ చేయాలని చెప్పడంతో ఆమె ఇంటిని ఖాళీ చేయలేదు. ఇదిలా ఉంటే ఇంటి అసలు యజమాని కొడుకు వచ్చి కరెంట్‌ను కట్ చేసి వెళ్లి పోయాడు. దీంతో ఇద్దరి మధ్య గొడవ జరిగి ఇరువర్గాల వారు కర్రలతో కొట్టుకున్నారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు ఇరువురిపై కేసులు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నారు.

స్క్రాప్‌గోడౌన్‌లో అగ్ని ప్రమాదం

బండ్లగూడ, నవంబర్ 11 : ఆరంఘర్ చౌరస్తా వద్ద ఓ స్క్రాప్‌గోడౌన్‌లో సోమవారం అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది.ఈ ఘటనతో పరిసరా ప్రాంతాలన్ని దట్టమైన పొగలు అలుముకున్నాయి.దీంతో స్థానిక ప్రజలు భయాందోళనకు గురయ్యారు.విషయం తెలుసుకున్న పోలీసులు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు.రెండు ఫైర్ ఇంజన్లతో మంటలను అదుపు చేశారు.
ఈ ఘటనలో ఎవరికి ఎలాంటి ప్రమాదం జరుగలేదని పోలీసులు తెలిపారు.అత్తాపూర్ పోలీసులు కేసు నమో దు చేసుకుని దర్యాప్తు చేపడుతున్నారు.

శాటిలైట్ ద్వారా విద్యను స్వాగతించాలి

సీబీఐ మాజీ జేడీ లక్ష్మీనారాయణ

ఖైరతాబాద్, నవంబర్ 11 : గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఇంటర్నెట్ లేకుండా శాటిలైట్ ద్వారా విద్యనందించడం స్వాగతించాల్సిన విషయమని సీబీఐ మాజీ జాయింట్ డైరెక్టర్ లక్ష్మీనారాయణ అన్నారు. లక్డీకాపూల్‌లో గ్రామీణ విద్యాజ్యోతి భారత్, ఐ లెర్న్ ఇంజిన్స్ మెటాలెర్న్ ఇన్‌స్పైర్ సంస్థల సంయుక్తాధ్వర్యంలో ఏర్పాటు చేసిన శాటిలైట్ డిజిటల్ ఎడ్యుకేషన్ స్టూడియోను లక్ష్మీనారాయణ, ట్రిస్మా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ శివరాత్రి యాదగిరి, లెర్న్ ఇన్‌స్పైర్ చైర్మన్ కల్యాణ్, నేషనల్ ఇండిపెండెంట్ స్కూల్ అధ్యక్షుడు డాక్టర్ కులభూషణ్ శర్మ, ఆలిండియా ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ డైరెక్టర్ ఆగస్టిన్‌తో కలిసి ప్రారంభించారు. లక్ష్మీనారాయణ మాట్లాడుతూ మన దేశంలో నేటికీ ఇంటర్నెట్ సౌకర్యం లేని గ్రామాలున్నాయని, అలాంటి తరుణంలో శాటిలైట్ ద్వారా విద్యార్థులకు విద్యను చేరువ చేయడం అభినందనీయమన్నారు. గ్రామీణ విద్యాజ్యోతి వ్యవస్థాపకులు డాక్టర్ సోమశేఖర్ మాట్లాడుతూ ట్రిస్మా సహకారంతో గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న బడ్జెట్ స్కూళ్లలోకి డిజిటల్ ఎడ్యుకేషన్ తీసుకువస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో శేఖర్ రావు పాల్గొన్నారు.

ఎడ్యుకేషన్ స్టూడియో ప్రారంభోత్సవంలో లక్ష్మీనారాయణ

నార్సింగి వ్యవసాయ మార్కెట్ కమిటీ

చైర్మన్‌గా కోట వేణుకుమార్‌గౌడ్

మణికొండ, నవంబర్ 11: నార్సింగి వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన చైర్మన్‌గా కోట వేణుకుమార్‌గౌడ్‌ను నియమిస్తూ కాంగ్రెస్ సర్కార్ సోమవారం అధికారికంగా ఉత్తర్వులు జారీ చేసింది. కోట వేణుకుమార్‌గౌడ్ సేవలను కాంగ్రెస్ పార్టీ అధిష్టానం గుర్తించి మార్కెట్ కమిటీ చైర్మన్ పదవిని కట్టబెట్టింది. పార్టీ పటిష్టత కోసం, కార్యకర్తల సమన్వయం, సర్కార్ సంక్షేమ పథకాలను అర్హులైన వారందరికి అందించడంలో నిరంతరం శ్రమించే నాయకుడిగా వేణుగౌడ్‌కు మంచి గుర్తింపు ఉందన్నారు. వైస్ చైర్మన్‌గా దశరథ్, సభ్యులుగా ఎం.నర్సింహ ధర్మపురి, బి.రాజు, ఎం.శేఖర్‌బాబుయాదవ్, అబ్దుల్ సాధిఖ్, ఏ.కుమార్, మాచర్ల రాజు, డి.బాలరాజు, బి.వి.లక్ష్మి, ఏ.శ్రీకాంత్‌గౌడ్, వి.బాల్‌రెడ్డి, తలారి ప్రేమ్‌కుమార్, ఏ.మల్లేష్ తదితరులు ఎన్నికయ్యారు.

మంత్రి తుమ్మలను కలిసి శుభాకాంక్షలు తెలుపుతున్న మార్కెట్ కమిటీ చైర్మన్ వేణుకుమార్‌గౌడ్

మార్కెట్ కమిటీ ఆధునీకరణకు కృషి

పార్టీలో కష్టపడి పని చేసే నాయకులకు తప్పక గుర్తింపు లభిస్తుందని నార్సింగి వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన చైర్మన్ కోట వేణుకుమార్ గౌడ్ సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో పేర్కొన్నారు. మార్కెట్‌ను అధునాతన పద్ధతిలో ఆధునీకరించేందుకు కృషి చేస్తానన్నారు.



నివాళి: భారత ప్రభుత్వ తొలి విద్యాశాఖ మంత్రి మౌలానా అబ్దుల్ కలామ్ ఆజాద్ జయంతి సందర్భంగా రాజేంద్రనగర్ డివిజన్ పరిధిలోని హ్యాపీ హోమ్స్‌లో సయ్యద్ ముజమీల్ అహ్మద్ ఆధ్వర్యంలో నిర్వహించిన జయంతి వేడుకలకు ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ ముఖ్యఅతిథిగా పాల్గొని ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు పాల్గొన్నారు. –బండ్లగూడ,నవంబర్ 11

గ్రామదేవత పోచమ్మతల్లి ఆలయ నాలుగో వార్షికోత్సవ ఉత్సవాలు ఖానాపురం గ్రామంలో అంగరంగ వైభవోపేతంగా జరిగాయి. నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని ఖానాపురం గ్రామం వేదపండితుల మంత్రోచ్చరణల నడుమ సోమవారం మార్మోగింది. గ్రామ పెద్దలు పాల్గొని ప్రత్యే పూజలు నిర్వహించారు. – మణికొండ

సర్దార్ వల్లభాయ్ పటేల్ కేసరి

కుస్తీ పోటీల బ్రోచర్ ఆవిష్కరణ

అత్తాపూర్‌లో సర్దార్ వల్లభాయ్ పటేల్ కేసరి కుస్తీ పోటీల బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

మైలార్‌దేవ్‌పల్లి, నవంబర్ 11: సర్దార్ వల్లభాయ్ పటేల్ కేసరి 6వ కుస్తీ పోటీలను ఘనంగా నిర్వహించేందుకు భారీ ఏర్పాట్లు చేస్తున్నామని నిర్వాహకులు నారగూడెం మల్లారెడ్డి, గోరిగే రాజు పైల్వాన్‌లు అన్నారు. ఈ నెల 15,16,17 తేదీల్లో అత్తాపూర్‌లోని రాంబాగ్ రామాలయం గ్రౌండ్‌లో ఈ పోటీలను నిర్వహిస్తున్నామన్నారు. ఈ పోటీలకు ముఖ్య అతిథులుగా కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి, ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు డాక్టర్ కె.లక్ష్మణ్‌లు హాజరుకానున్నారన్నారు. ఈ మేరకు సోమవారం కిషన్‌రెడ్డి, డాక్టర్ కె.లక్ష్మణ్‌లను కలిసి పోటీల బ్రోచర్‌ను విడుదల చేయడంతో పాటు ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో సాబాద విజయ్‌కుమార్, జయానంద్‌రెడ్డి, గురు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ ఉండని

ఉండని ప్రాంతాలు

జూబ్లీహిల్స్,నవంబర్11: విద్యుత్ లైన్ల మరమ్మతులు, చెట్ల కొమ్మల తొలగింపు, ఇతర పనుల కారణంగా మంగళవారం వివిధ 11 కేవీ ఫీడర్ల పరిధిలో విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు విద్యుత్ అధికారులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. కృష్ణానగర్ సబ్‌స్టేషన్ తన్వీర్ హాస్పటల్ ఫీడర్, 'ఎ' బ్లాక్ ఫీడర్‌ల పరిధిలో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు, కళ్యాణ్‌నగర్ సబ్‌స్టేషన్.. యూసుఫ్‌గూడ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు బంజారాహిల్స్ సీబీడీ ఏడీఈ గోపి తెలిపారు. ఫిలింనగర్ సబ్‌స్టేషన్.. ఎమ్మెల్యే కాలనీ ఫీడర్ పరిధిలో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు.. ఎమ్మెల్యే కాలనీ సబ్‌స్టేషన్ కేబీఆర్ పార్క్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు.

క్రమశిక్షణ, పట్టుదలతో..

లక్ష్యాలు సాధించాలి

శేషసాయిను అభినందిస్తున్న అత్తాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కె.శ్రీలత

మైలార్‌దేవ్‌పల్లి, నవంబర్ 11: విద్యార్థులు లక్ష్యాలను సాధించేందుకు క్రమశిక్షణ, పట్టుదల ఎంతో ముఖ్యమని అత్తాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కె.శ్రీలత అన్నారు. విల్లువిద్యలో ఉత్తమ ప్రతిభ కనబరిచి రజక పతకాన్ని సాధించిన శేషసాయిను సోమవారం పాఠశాలలో ఉపాధ్యాయులు అభినందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ కె.శ్రీలత మాట్లాడుతూ పాఠశాలలో 6వ తరగతి చదువుతున్న శేషసాయి విల్లువిద్యలో ఉత్తమ ప్రతిభ కనబరించారు. ఇట